క్లుప్తంగా

ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలి



సంఘీభావం తెలుపుతున్న సంకినేని వరుణ్

దురాజ్‌పల్లి : 104 ఎఫ్‌డీహెచ్‌ఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్‌రావు కోరారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 104 ఉద్యోగులు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పని చేస్తున్నారని అన్నారు. వెంటనే వారిని క్రమబద్ధీకరించాలని కోరారు. ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు జి.రాజు, రవి, శివకుమార్, ఉపేందర్, నాగరాజు, సైదులు, మాణిక్యం, ఉమారాణి, సైదమ్మ, శ్రావణి, బ్రహ్మం, నాగమణి, నరసింహారావు, వెంకన్న, వీరబ్రహ్మం, కృష్ణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులతోనే ప్రారంభం శోచనీయం



మాట్లాడుతున్న కుమ్మరి సంఘం నాయకులు

నూతనకల్ : మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రారంభించింది కుమ్మరి సంఘం భవనమా.. లేక బీఆర్ఎస్ కార్యాలయమా అని కుమ్మరి సంఘం జిల్లా నాయకుడు శెనిగల రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కుమ్మరి సంఘం నిర్మాణం కోసం మొదటి నుంచి కష్టపడి పనిచేసి, కుల సంఘాన్ని అభివృద్ధి చేసిన వారిని మర్చిపోవడం దారుణమన్నారు. ఎవరికీ చెప్పకుండా కేవలం తన అనుచర వర్గానికి మాత్రమే చెప్పి భవన నిర్మాణం ప్రారంభించడం శోచనీయమని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో సంఘ భవనానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు ఎనిగతల సోమయ్య, దరిపెల్లి వీరన్న, కొలిచెల్మ సోమలింగం, బొడ్డుపల్లి అంజయ్య, పరశురాములు, వెంకన్న, శ్రీను, యాదగిరి పాల్గొన్నారు.

డీలర్ మృతికి సంతాపం

మద్దిరాల : ముకుందాపురం గ్రామానికి చెందిన డీలర్ మీసాల చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ శుక్రవారం చంద్రయ్య మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ అక్కిరెడ్డి జ్యోతిఉపేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

శ్మశానవాటికలో షాదీఖానా నిర్మాణం ఆపాలి



షాదీఖానా వద్ద నిరసన తెలుపుతున్న శ్మశాన వాటిక యజమానులు

సూర్యాపేట : తమ కుటుంబ సభ్యుల కోసం కేటాయించిన శ్మశాన వాటికలో షాదీఖానా నిర్మాణం చేపట్టడం అన్యాయమని శ్మశాన వాటిక స్థల యజమాని సయ్యద్ అబ్దుల్ సత్తార్ వారసులు సయ్యద్ ఖాజా మొయినుద్దీన్, అబ్బాస్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ సమీపంలో ఉన్న షాదీఖానా వద్ద తమ దస్త్రాలతో నిరసన తెలిపారు. ఈ విషయంలో మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసి న్యాయం చేయాలని కోరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నిజామొద్దీన్, అన్వర్, ఇస్రార్ హమ్మద్, రియాజ్, నజీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి పంపిణీ



డి.కొత్తపల్లిలో యువకులకు క్రీడాసామగ్రి అందజేస్తున్న వైస్ ఎంపీపీ మణిమాల

నాగారం : యువకులు క్రీడాసామగ్రిని సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని డి.కొత్తపల్లిలో క్రీడాప్రాంగణానికి ప్రభుత్వం నుంచి వచ్చిన క్రీడా సామగ్రిని యువకులకు అందజేసి మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వం వననర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నారు. యువకులు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ పేరుమళ్ల రవి, కార్యదర్శి కొమ్ము అరుణ్, వార్డు సభ్యులు, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సీజనల్ జ్వరాల ముప్పు

- బొప్పారం, శెట్టిగూడెంలో 30మందికి పైగా జ్వర పీడితులు
- చికిత్స కోసం ఖమ్మం, సూర్యాపేట ఆస్పత్రులకు వెళ్తున్న బాధితులు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని బొప్పారం, శెట్టి గూడెం గ్రామాల్లో గత పదిరోజులుగా సీజనల్ జ్వరాలతో ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. గత వారం రోజుల్లో గ్రామాల్లో ఇంటింటా జ్వరాల బాధితులు పెరుగుతున్నారు. మండల వైద్య సిబ్బందికి సమాచారం ఇస్తే సాధారణ జ్వరాలే అని.. అలాగే వచ్చిపోతుంటాయని చెబుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. కొన్ని కుటుంబాల్లో అందరికీ జ్వరం రావడం ఆందోళన కలిగిస్తోంది. పత్తి, మిర్చి, వరి పంటల కలుపు పనుల్లో బిజీగా ఉండే సమయంలో ఈ జ్వరాలు వస్తుండడంతో ఎవరూ పనులకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. బాధితులు వ్యవసాయ పనులు వదిలి చికిత్స కోసం పట్టణ ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. శెట్టిగూడెంలో శుక్రవారం క్యాంపు నిర్వహించినప్పటికీ పలువురు సూర్యాపేట, ఖమ్మం హాస్పిటళ్లకు వెళ్లారు. బొప్పారంలో 30మందికి పైగా సీజనల్ జ్వరాలు సోకి అస్వస్థకు గురయ్యారు. శెట్టిగూడెంలో కూడా సీజనల్ జ్వరాల బాధితులు పెరుగుతున్నారు. శెట్టిగూడెంలో ఓ వీధిలోని జనం మొత్తం వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా శుక్రవారం స్థానిక వైద్యసిబ్బంది గ్రామంలోని పాఠశాలలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండలంలోని చాలా గ్రామాల ప్రజలు సీజనల్ జ్వరాలతో ఇబ్బందులకు గురవుతున్నారని, అన్ని గ్రామాల్లో వైద్యసిబ్బంది ప్రత్యేక క్యాంపులు నిర్వహించి చికిత్స అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



శెట్టిగూడెంలో వైద్యశిబిరం నిర్వహిస్తున్న సిబ్బంది

రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను, పాఠశాల ఆవరణలో మన ఊరు–మన బడి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రాఘవపురంప్రాథమిక పాఠశాలలో రూ.10 లక్షల నిధులతో మన ఊరు–మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్, వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, తహసీల్దార్ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో మన ఊరు-మన బడి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

15 నుంచి దేవీ శరన్నవరాత్రులు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

భానుపురి : ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు శ్రీ సంతోషిమాత ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశంగుప్త, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్ తెలిపారు. శుక్రవారం దేవాలయ ఆవరణలోని ఆధ్యాత్మిక గ్రంథాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొత్త మల్లికార్జున్, పబ్బా ప్రకాశరావు, సోమా శ్రీశైలం, యమ వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి, తాళ్లపల్లి రామయ్య, పాలవరపు రామమూర్తి, ముదిరెడ్డి లింగారెడ్డి, తల్లాడ వెంకటేశ్వర్లు, ఆలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణశర్మ, కక్కిరేణి పద్మావతి, పాటి వనజ, గుండా సువర్ణ, కంచర్ల లీలా, జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

ఆందోళన బాటలో ఆరోగ్యమిత్రలు

అర్వపల్లి : అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్యమిత్రలు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన బాట పట్టారు. అందులో భాగంగా జిల్లాలో పని చేస్తున్న 23 మంది ఆరోగ్యమిత్రలు సమ్మెకు దిగారు. శని, ఆదివారాలు కూడా సమ్మెలో ఉండనున్నారు. జిల్లాలోని ఆరోగ్యమిత్రలంతా సమ్మెబాట పట్టి హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్టు భవన్ ముట్టడికి తరలివెళ్లారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయి. ఆరోగ్యమిత్రల సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ చత్రునాయక్ మాట్లాడారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్, రమణ, వేణుగోపాల్‌రెడ్డి, మధుసూదన్, కృష్ణకుమార్, సుజాత, వెంకటలక్ష్మి, సతీష్‌రెడ్డి, గురుప్రసాద్ పాల్గొన్నారు.

‘డబుల్’ ఇళ్ల పంపిణీకి మోక్షం

- ఏపూరులో నేడు డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక
- నిర్మాణం పూర్తయిన 65 ఇళ్లలో 50 ఇళ్లకు మాత్రమే ‘డ్రా’
- మరమ్మతు కోసం 15ఇళ్లు నిలుపుదల

ఆత్మకూర్ (ఎస్) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పథకం ఆత్మకూరు మండలంలో 7 ఏళ్ల తర్వాత పంపిణీకి సిద్ధమైంది. మండలంలోని ఏపూరు, తుమ్మల పెన్ పహాడ్ ఆవాసం క్రిష్ణ సముద్రం గ్రామాల్లో గత ఏడేళ్ల క్రితం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టారు. క్రిష్ణ సముద్రంలో 50 ఇళ్లు, ఏపూరులో 65 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. క్రిష్ణ సముద్రంలో నిర్మాణం పూర్తయి ఐదేళ్లు గడుస్తున్నా అధికారులు ఇళ్లను పంపిణీ చేయకపోవడంతో సంవత్సరం క్రితమే లబ్ధిదారులు ఇళ్లలోకి చేరిపోయారు. మంత్రి జగదీష్ రెడ్డి దత్తత గ్రామమైన ఏపూరులో 65 ఇళ్ల నిర్మాణం ప్రారంభించి ఏడేళ్లవుతుండగా 6 నెలల క్రితమే నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ ఇళ్ల కోసం 275 మంది దరఖాస్తు చేసుకోగా 148 మందిని మాత్రమే ఇళ్లు లేని నిరుపేదలుగా అధికారులు గుర్తించారు. 65 ఇళ్లలో 15 ఇళ్ల మరమ్మతులు చేపట్టాల్సి ఉండగా 50 ఇళ్లకు మాత్రమే శనివారం డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఈ లబ్ధిదారుల ఎంపికలో వికలాంగులు, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ప్రకారం కేటాయించి పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు.



ఏపూరులో నిర్మించిన ఇళ్లు

ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



అర్వపల్లి : కోడూరులో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య



తిరుమలగిరిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్



పెన్‌పహాడ్ : అనంతారంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



నాగారం : వర్ధమానుకోటలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, వైస్‌ఎంపీపీ



మద్దిరాల : గోరంట్లలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎస్‌ఏ.రజాక్, నాయకులు

అర్వపల్లి : ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోడూరు, కోమటిపల్లి, కాసర్ల పహాడ్, వేల్పుచర్ల, పర్సాయపల్లి, బొల్లంపల్లి, సూర్యనాయక్‌తండా, నాణ్యతండా, లోయపల్లి తదితర గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, సర్పంచ్‌లు స్వాతిరవీందర్‌నాయక్, మాణిక్యం, శాంతమ్మ, గుయ్యని బాబు, జాల నర్సయ్య, జ్యోతిరాణి, కరుణాకర్, దానం సుజాత, ఎంపీటీసీలు బొడ్డు భద్రమ్మ, రాచకొండ గీత, బొడ్డు రామలింగయ్య, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామంలో బతుకమ్మ చీరలను సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి మైసయ్య, హన్మంతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని పండుగలకు గౌరవం..

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పండుగలను గౌరవిస్తుందని తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దసరా కానుకగా చీరలు..

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా ఆడపడుచులకు బతుకమ్మ చీరలను అందిస్తోందని ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు. శుక్రవారం వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, శాంతినగర్ గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. అలాగే క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బోయిని శోభలింగమల్లు, పసుపులేటి ప్రేమలతవెంకట్‌రెడ్డి, షేక్.నాగుల్‌మీరా, ఎంపీటీసీ ఈరేటి స్వప్నఅంజయ్య, కార్యదర్శులు అరుణ్, శ్రీనివాస్, వీరేందర్, నాయకులు ఈదుల కిరణ్, బండగొర్ల ఎల్లయ్య, వార్డు సభ్యులు, ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

పేద, ధనిక భేదం లేకుండా..

మద్దిరాల : పేద, ధనిక భేదం లేకుండా మహిళలందరూ బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ పేద మహిళలకు బతకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారని మద్దిరాల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోరంట్ల గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ దామర్ల వెంకన్న, ఎంపీటీసీల సిరంశెట్టి వెంకన్న, జిలకర చంద్రమౌళి, కార్యదర్శి మంగ, మహిళలు పాల్గొన్నారు.

మాదిగలకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

తిరుమలగిరి : తుంగతుర్తి రిజర్వుడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్ ప్రధాన పార్టీలు మాదిగ అభ్యర్థులకే కేటాయించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు పర్యాయాలు ప్రధాన పార్టీలు మాల అభ్యర్థులకే టికెట్లు ఇచ్చారని, ఈసారైనా మాదిగలకు కేటాయించాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మాదిగల ఓట్లు 50 వేలకు పైగా ఉంటాయని, మాలల ఓట్లు 16 వేలు మాత్రమేనని తెలిపారు. మాదిగలకు ఏ పార్టీ టికెట్ ఇచ్చినా వారికి మద్దతుగా ఉండి గెలిపిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు కందుకూరి శ్రీను, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాల్వాయి బాలయ్య, బొజ్జ సైదులు, బోడ సునీల్, ప్రశాంత్, అంజయ్య, శ్రీను, గంగరాజు, చిరంజీవి, గోవర్ధన్, లక్ష్మీకాంత్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించాలి



తిరుమలగిరిలో మాట్లాడుతున్న సామేల్

తిరుమలగిరి : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని ఓడించాలని కాంగ్రెస్ నాయకుడు మందుల సామేల్ కోరారు. శుక్రవారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో కొట్లాడానని తెలిపారు. ఉద్యమకారులకు బీఆర్ఎస్ పార్టీ ద్రోహం చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో మాదిగ మంత్రులే లేరని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని అన్నారు. సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే చెప్పిన వారికే వస్తున్నాయని ఆరోపించారు. బీసీ బంధు పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టారని విమర్శించారు. తెలంగాణ వస్తే విద్యార్థులకు ఉద్యోగాలు వస్తాయనుకుంటే పేపర్ల లీకేజీల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఆగమై పోయిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మాదిగ సామాజిక వ్యక్తులకే అసెంబ్లీ టికెట్లు ఇవ్వాలన్నారు.సమావేశంలో పాలకుర్తి రాజయ్య, అమరేందర్‌రెడ్డి, అంబేద్కర్, జమ్మిలాల్, హఫీజ్, సుదర్శన్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

8న ఆత్మీయ సమ్మేళనం

తుంగతుర్తి : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఈ నెల 8న 1982–83 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు జయప్రదం చేయాలని వారు కోరారు.

ఆయిల్‌పామ్‌పై అవగాహన



మాట్లాడుతున్న వ్యవసాయ విస్తరణ అధికారి

అర్వపల్లి : ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులు ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం కోరారు. అడివెంల గ్రామంలో రైతు బీరవోలు సుందర్‌రెడ్డి సాగుచేస్తున్న ఆయిల్‌పామ్ తోటలో శుక్రవారం నిర్వహించిన రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నీటి వసతులు కలిగిన రైతులు ఆయిల్‌పామ్ సాగుచేసి ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు. ఈ సదస్సులో పతాంజలి ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధి ముత్యంరాజు, సుందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, గురువయ్య, పెద్ద వీరారెడ్డి, బంటు యాదగిరి, లింగయ్య ఉన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం

అర్వపల్లి : అర్వపల్లికి చెందిన ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య తల్లి వెంకటమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బాషపంగు భాస్కర్ పరామర్శించారు. రూ. 10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తేపురం విజయ్‌కుమార్, అనుదీప్, విజయ్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు

అర్వపల్లి : హలో ముదిరాజ్ – చలో హైదరాబాద్ పేరుతో ఈ నెల 8న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని జాజిరెడ్డిగూడెం మత్స్య పారిశ్రామిక సహకారసంఘం చైర్మన్ మామిడి విజయ్‌కుమార్ కోరారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెంలో ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీలతో సంబంధం లేకుండా సభకు ముదిరాజ్‌లు తరలి రావాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మామిడి నవీన్, మేడెబోయిన పవన్, చింతల రాజు, పోతుల విక్రం, సంకటబోయిన నాగరాజు, కృష్ణ, రమేష్, గణేష్, రామ్మూర్తి, భద్రయ్య, నాగయ్య, యాగయ్య, సంతోష్, సోమయ్య, కిరణ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

దురాజ్‌పల్లి : ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పీఎస్‌ఆర్ సెంటర్‌లో ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి, పుష్ప, ఉమా, మేరమ్మ, సైదమ్మ, అమల, సంధ్య, ఉపేంద్ర, సబిత, మున్నీ, సుమతి,సంతోష పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, ఆశా వర్కర్ల సంఘం జిల్లా కన్వీనర్ నకిరేకంటి సరిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆశా వర్కర్లు, సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు గోవర్ధనమ్మ, ఇందిర, రమణ, జ్యోతి, నీలమ్మ, సుజాత, కనకమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



దురాజ్‌పల్లి : జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా కార్యకర్తలు, నాయకులు

అర్వపల్లి : కనీస వేతనం అందించడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండల ఆశా కార్యకర్తలు శుక్రవారం అర్వపల్లి జైజంక్షన్‌లో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు పగిడిమర్రి పద్మ, ఎస్. జ్ఞానసుందరి, నాగమ్మ, విజయ, సైదమ్మ, యల్లమ్మ, స్వరూప, అరుణ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట చేస్తున్న ఆశా వర్కర్ల చేస్తున్న దీక్ష శుక్రవారం మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సూర్యాపేట–ఖమ్మం రహదారిపై రాస్తారోకో చేశారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో హుస్సేని, అనిత, నాగమణి, విజయ, శ్రీదేవి, నీల, శైలజ, ఉపేంద్ర, సునీత, జ్యోతి, సైదమ్మ, మంగమ్మ, జానిబీ, శైలజ, దివేనమ్మ, లలిత, రజిత తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంలలో రాస్తారోకో..



అర్వపల్లిలో..



పెన్‌పహాడ్‌లో..

పాఠశాలలో అల్పాహారం ప్రారంభం



తిరుమలగిరి పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహారం కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉదయం అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, తహసీల్దార్ రమణారెడ్డి, వైద్యాధికారి వందన, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, మండల పంచాయతీ అధికారి మారయ్య, కందుకూరి లక్ష్మయ్య, పత్తెపురం సరిత, గిలకత్తుల ప్రియలత, బత్తుల శ్రీను, సంకెపల్లి నరోత్తమ్‌రెడ్డి పాల్గొన్నారు.

కోర్టుల మంజూరుపై హర్షం

కోదాడ : కోదాడకు ప్రభుత్వం రెండు కోర్టులను మంజూరు చేసింది. ఈమేరకు శుక్రవారం జీఓ విడుదల చేసింది. ప్రస్తుతం కోదాడలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు ఉన్నాయి. ప్రస్తుతం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరయ్యాయి. వీటిని త్వరలో ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. కోదాడకు రెండు కోర్టులు మంజూరు చేయడం పట్ల కోదాడ బార్ అసోసియేషన్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

నడిగూడెం : నడిగూడెం తహసీల్దార్‌గా హేమామాలిని శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ నుంచి ఆమె బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న టి.నాగేశ్వరరావు సూర్యాపేట మండలానికి బదిలీపై వెళ్లారు.

అర్హులకే దళితబంధు ఇవ్వాలి

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో అనర్హులకు దళితబంధు ఇస్తున్నారని ఆ గ్రామ దళితులు శుక్రవారం కోదాడలోని ఆర్డీఓ, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఆయా కార్యాలయాల్లో అధికారులకు వినపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడారు. గ్రామంలో నిరుపేదలైన దళితులకు దళితబంధు ఇవ్వకుండా భూములు, ఆస్తులు ఉన్న వారికి ఇస్తున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు వారికి నచ్చినవారికి దళితబంధు వచ్చేలా పైరవీలు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆర్డీఓ స్పందించి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారని చెప్పారు. కార్యక్రమంలో నేలమర్రి శ్రీను, మంద నరేందర్, దాసరి నాగేంద్రబాబు, క్రాంతి, కిషోర్, శ్రీకాంత్, శంభయ్య, సత్తయ్య, వినోద్, దావీద్, మహిళలు ఉన్నారు.

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

మునగాల : మండల కేంద్రంలోని పలు వార్డుల్లో శుక్రవారం సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఉపసర్పంచ్ వెంకయ్య, ఎంపీటీసీలు కాసర్ల కల్పన, ఉప్పుల రజితలు డ్రెయినేజీ నిర్మాణం, సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కలకోవలో ఎంపీటీసీ నిధులు రూ.2 లక్షలు, పంచాయతీ నిధులు రూ.3 లక్షలతో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులను సర్పంచ్ కొంపెల్లి సుజాత, ఎంపీటీసీ గన్నా భవాని, ఉపసర్పంచ్ బెల్లంకొండ చినవెంకన్న ప్రారంభించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు, యువతకు క్రీడా సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శులు శ్వేత, దొంగరి సైదులు, వార్డు సభ్యులు మహేశ్వరి, వీరబాబు, శ్రీనివాసరావు, నిర్మల, కోఆప్షన్ సభ్యులు వీరయ్య, చిన సైదులు, వెంకటమ్మ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వీరభద్రం, గ్రామపెద్దలు వీరబాబు, నరసింహారావు పాల్గొన్నారు.